మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ బి సంతోష్

గద్వాల ప్రతినిధి మార్చి 7 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ మహిళల ద్వార కేక్‌ను కట్ చేయించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలకు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ సంతోష్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్‌రెడ్డి

- ఖారారు చేసిన గులాబీ బాస్ కేసీఆర్
- ఉమ్మడి జిల్లా నేతలతో చర్చించి నిర్ణయం
- గతంలో ఉమ్మడి పాలమూరు జెడ్పీ వైస్ చైర్మన్‌గా అనుభవం

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 7, ప్రభాతవార్త: ఎట్టకేలకు ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొత్తూరు మండలం నందిగామకు చెందిన నవీన్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈమేరకు ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలతో చర్చించి పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నవీన్‌రెడ్డి గతంలో ఉమ్మడి పాలమూరు జెడ్పీ వైస్ చైర్మన్‌గా పని చేశారు. ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉండడంతోపాటు ఆర్థికంగా కూడా బలమైన నేత కావడంతో అధిష్టానం అతని పేరును ఫైనల్ చేసినట్లు సమాచారం. కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నవీన్‌రెడ్డి బరిలో ఉండనున్నారు. నవీన్‌రెడ్డికి ఉమ్మడి జిల్లాపై పట్టు ఉండడంతో పార్టీలోనూ మంచి ఉన్నది. ఈక్రమంలో గెలుపుగుర్రంగా భావించి టికెట్ కేటాయించినట్లు తెలుస్తున్నది. ఉప ఎన్నికకు సంబంధించి మార్చి 11న నామినేషన్ల స్వీకరణ మార్చి 28న పోలింగ్ ఉండగా, ఏప్రిల్ 2న కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది. ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల నుంచి ఎంపీటీసీలు,. జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనే వారు (ఓటర్లు) 1445 ఉన్నారు. అందులో బీఆర్ఎస్‌కు చెందినవారే 850వరకు ఉన్నారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డిని ఖరారు చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ ఇంకా అభ్యర్థి చేయలేదు.

దేవుడి భూములను కాపాడుకుందాం..

దేవుడి భూములు దేవుడికే చెందాలి..
సంత స్థలం వివాదాం పై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తా..
రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి..

పెబ్బేరు,మార్చి 7,ప్రభాతవార్త : వనపర్తి జిల్లాల్లో ఉన్న దేవుడి భూములను కాపాడుకుందామని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. పెబ్బేరు పట్టణంలోని చెలిమిళ్లకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దొడ్ల దయానంద్ తండ్రి దొడ్ల పెద్ద శ్రీనివాసులు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి గురువారం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రతి శనివారం కొనసాగే వారంతపు సంత స్థలం వివాదాం పై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడి భూములు దేవుడికే చెందాలన్నారు. దేవుడి మన్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. సంత స్థలం విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదలను సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి సంత స్థలాన్ని కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సంత స్థలాన్ని కాపాడి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బుల్లెట్ రాముడు, దేవన్న గౌడ్, టైలర్ రాజు, రాజు గౌడ్, భరత్ కుమార్, గంధం అంజి, వడ్డే అంజి, ఖాసీం, మేఘా రెడ్డి, దయానంద్ తదితరులు ఉన్నారు.

యువత నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకోవచ్చు..

రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం అవగాహన కల్పించాలి
ఎపిక్ కార్డులు సకాలంలో ఓటర్లకు అందేటట్లు చూడాలి
కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి మార్చి 7 ప్రభాతవార్త: ఏప్రిల్ 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న యువత నామినేషన్ వేసే చివరిరోజు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, తుది ఓటరు జాబితా అనంతరం వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఫారం 6,7,8ల పరిష్కారం, 1500 అంతకన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్‌ల నుండి మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు వంటి అంశాలపై సలహాలు సూచనలు తీసుకోవడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం తమవంతుగా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఎపిక్ కార్డులు పోస్టు ద్వారా పంపించడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన ఫారం 6,7,8 లను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని ఇప్పటివరకు 79 డబుల్ ఓటర్లను గుర్తించడం జరిగిందన్నారు. వాటిని ఫారం 7 తీసుకుని తొలగించడం జరుగుతుంది. ఒకే పోలింగ్ స్టేషన్‌లో 1500 అంతకన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వాటిని ఆగ్జిలరి పోలింగ్ స్టేషన్‌గా మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతి పాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు వీపనగండ్ల, అయ్యవారిపల్లి, మియాపూర్, పానుగల్ మండలం నిజామాబాద్, వనపర్తి, చిట్యాల, నాగరాల, గోపాల్‌పేట, తాడిపర్తి, పెబ్బేరు మండలం రామమ్మపేటలలో అగ్జిలరి పోలింగ్ స్టేషన్‌ల అవశ్యకతను గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే చెప్పల్సిందిగా కోరారు. ఎపిక్ కార్డులు సకాలంలో ఓటర్లకు అందేటట్లు చూడాలని ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కోరారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నాగేశ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ వెనాచారి, టిడిపి కే.శంకర్, సిపియం మొహమ్మద్ జబ్బార్, బిఆర్ఎస్ సయ్యద్ జమిల్, సిపిఐ రమేశ్, బిజెపి నుండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జోష్..

- పాలమూరు ప్రజా దీవెన సభతో నూతనోత్సాహం
- ఎంపీ,ఎమ్మెల్సీగా వంశీచంద్ రెడ్డి, జీవన్‌రెడ్డిని గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపు
- పాలమూరుకు ప్రత్యేక ప్రణాళిక
- స్వయంగా ముఖ్యమంత్రే మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జి
- రెండు పార్లమెంట్ స్థానాల గెలుపుపై ఫోకస్
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 7, ప్రభాతవార్త ః పాలమూరు ప్రజాదీవెన సభతో నాయకులు, కార్యకర్తల్లో నయా జోష్ నింపింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోన బుధవారం నిర్వహించిన సభతో సీఎం ఎన్నికల శంఖారావం పూరించారని చెప్పవచ్చు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మన్నె జీవన్‌రెడ్డిని ప్రకటించడమే కాకుండా వారిని భారీ మెజార్టీతో గెలిపించి తనకు మరింత బలాన్ని చేకూర్చాలని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకనటించడంతో కార్యకర్తలు హర్షధ్వానాల మధ్య జై రేవంతన్న అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా కావడంతో ఉమ్మడి పాలమూరులోని రెండు పార్లమెంట్ స్థానాలు, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో విజయం సాధించే దిశగా సీఎం ఫోకస్ పెట్టినట్లు తెలుస్తున్నది.

ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి..

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి గత రెండు వారాల కిందట పాలమూరు న్యాయయాత్ర పేరుతో చేపట్టిన పాదయాత్ర ముగింపు సభగా నిర్వహించిన ప్రజాదీవెన సభ సక్సెస్ కావడంతో వంశీచంద్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే మొదటి కాంగ్రెస్‌లో కొనసాగడం, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేగా, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా, అటు పార్టీలో ఇటు ప్రజల్లోనూ మంచి పేరు సంపాదించారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో పాలమూరు న్యాయయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలు తెలుసుకుంటూ, అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ యాత్రం సాగించి ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించి తాను తెలిచాక ఏం చేయాలో ఒక కార్యచరణతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలోనే 17పార్లమెంట్ స్థానాల్లో తొలి అభ్యర్థిగా స్వయంగా రేవంత్‌రెడ్డి కోస్గి సభలో ప్రకటించి పార్టీ శ్రేణుల్లో, అభిమానుల్లో కొత్త ఉత్సాహం తీసుకొచ్చారు. పదేండ్ల పాలనలో పాలమూరుకు రాష్ట్రంలోని బీఆర్ఎస్, కేంద్రంలోనీ బీజేపీ ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని చెప్పుకుంటూ వస్తూ ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తూ వస్తున్నారు వంశీచంద్‌రెడ్డి. పాలమూరు పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జిగా స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఉండడం ఒక బలం కాగా, 7అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందడం వంశీచంద్‌కు కలిసివస్తున్నట్లు చెప్పవచ్చు.



ఎమ్మెల్సీగా మన్నె జీవన్‌రెడ్డి

టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన సంగతి తెలిసిందే. పాలమూరు ప్రజా దీవెన సభలోనూ సీఎం రేవంత్‌రెడ్డి యువకుడు సర్పంచుల సమస్యలు తెలిసినవాడు, సర్పంచుల పెండింగ్ బిల్లులు సైతం మంజూరు చేయించగల సత్తా ఉన్న వాడు అంటూ జీవన్‌రెడ్డిని గెలిపించాలంటూ పిలుపునిచ్చారు. జీవన్‌రెడ్డికి కూడా మొదటి నుంచి ఇటు టీఆర్ఎస్‌తోపాటు అటు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఎవరితోనూ విబేధాలు లేకుండా మంచిపేరుప్రఖ్యాతలు కలిగిన వ్యక్తి కావడంతో ఉప ఎన్నికలో గెలవడం కష్టమేమి కాదని భావిస్తున్నారు. ఉమ్మడి పాలమూరులోని 12స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడం, సీఎం సొంత జిల్లా కావడం కూడా జీవన్‌రెడ్డికి కలిసి వచ్చే అంశాలుగా చెప్పవచ్చు.

సీఎం స్పెషల్ ఫోకస్

ఉమ్మడి పాలమూరుపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని చెప్పవచ్చు, ఇటీవల కోస్గిలో నిర్వహించిన సభలో కొడంగల్ నియోజకవర్గానికి సుమారు 5వేల కోట్ల పనులకు సంబంధించి శంకుస్థాపనలు చేసిన సంగతి తెలిసిందే. ఇదేక్రమంలో మహబూబ్‌నగర్ ప్రజాదీవెన సభలోనూ పాలమూరు అభివృద్ధికి ప్రత్యేక కార్యాకరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికతో విద్యా, వైద్యం, ఉపాధికి సంబంధించి కశాశాలలు, కంపెనీలు, వైద్య కళాశాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పిన సంగతి తెలిసిందే. అయితే ఎన్నికల కోడ్ కారణంగా శంకుస్థాపనలు చేయలేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రతి ఒక్క రంగానికి సంబంధించి ఏ విధంగా ముందుకు వెళ్లాలో పూర్తి కార్యచరణతో వెల్లడిస్తామని దేశంలోనే పాలమూరును ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగనున్నట్లు సీఎం వెల్లడించారు. ఇందులో భాగంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలతోపాటు, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలతోనూ కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి తనకు మరింత బలాన్ని ఇవ్వాలని ప్రతి కార్యకర్త ఆ దిశగా అడుగులు వేయాలని సీఎం పిలుపునివ్వడంతో కార్యకర్తలు, నాయకులు నూతన ఉత్సాహంతో ఎన్నికల కదనరంగానికి సిద్ధమయ్యారు.

పాలమూరు ప్రాజెక్టులకు కృషి చేసింది నేనే..

సీఎం ప్రతిపక్షంలో ఉన్నట్లే మాటలు
అక్కడ బడేబాయ్ అని ఇక్కడ కేడీ అంటావా..?
అహంకారం మీడకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు
రాష్ట్రంలో 12 పార్లమెంట్ స్థానిలు సాధిస్తాం
బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ
మహబూబ్‌నగర్‌లో మీడియా సమావేశం

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 07 ప్రభాతవార్త : రేవంత్‌రెడ్డి సీఎంలా మాట్లాడడం లేదని, ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నా అనుకుంటున్నాడని అహంకారంతో కూడిన మాటలు తగ్గించుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. కాంగ్రెస్ నుంచి ఎవరైనా మరో 40 మంది ఎమ్మెల్యేలతో ఏక్‌నాథ్‌షిండేలా వస్తే అప్పుడు ప్రభుత్వం దిగిపోతుందేమో అని రేవంత్ రెడ్డి ఏక్‌నాథ్‌షిండే అవుతాడేమో అంటూ విమర్శలు వస్తున్నాయని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రపంచ దేశాలే ఇవాళ భారతదేశాన్ని మోడీని చూసి గర్వపడుతుంటే అంత గొప్ప ప్రధానిని మోడీ కేడీ అనడం సమంజసం కాదన్నారు. మొన్న ఆదిలాబాద్‌లో జరిగిన సభలో మోడీ బడేబాయ్ అంటూ సంబోధించి, నిన్న మహబూబ్‌నగర్‌లో కేడీ అనడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. కెసిఆర్ కూడా ఇలాగే అహంకారంతో విర్రవీగితే ప్రజలు ఫామ్ హౌజ్‌కే పరిమితం చేశారని గుర్తు చేశారు. వాళ్లలో వాళ్లకు నమ్మకం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరో దించాల్సిన అవసరం లేదని ప్రజలే దింపుతారని అన్నారు. కెసిఆర్ కంటే ఎక్కువ అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీల పేరుతో 412 హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టారని, ఇప్పటికీ ఒక్క పథకం కూడా సరిగా అమలు చేయలేదన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల కోసం కొట్లాడింది తానని, ఆ విషయం జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారని అన్నారు. రేవంత్‌రెడ్డిగాని వాళ్ల ఎమ్మెల్యేలు కాని ఎవరు కృషి చేశారో చెప్పాలన్నారు. బిజెపి ప్రభుత్వం మోడీ తెలంగాణకు ఉమ్మడి పాలమూరుకు ఏం చేయలేదని మాట్లాడుతున్నారని, పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్ల, కృష్ణా రైల్వేలైన్, జాతీయ రహదారితో పాటు, కిసాన్ సమ్మాన్‌నిధి, విశ్వకర్మ యోజన, ముద్రలోన్స్, స్ట్రీట్ వెండర్ లోన్స్ ఇలా ఎన్నో పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పది లక్షల కోట్లు బిజెపి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. 2014లో శంకుస్థాపన చేసిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని డిజైన్ మార్చి ఎస్టిమేషన్ పెంచి, అప్రోవ్‌ను కూడా జూరాల నుంచి కాకుండా నార్లాపూర్ నుంచి తీసుకోవడం జరిగిందన్నారు. ఇలా చేయడం వల్ల ఖర్చు పెరిగింది కానీ ఏం ప్రయోజనం లేదన్నారు. ఇటీవల జనవరి నెలలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో సహా మంత్రులు ఢిల్లీ చేరుకొని కేంద్రానికి విన్నవించినప్పుడు పాలమూరు ప్రాజెక్టు మొత్తం ఖర్చులో 60 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసినట్లు తెలిపారు. తెలంగాణలో 17 సీట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే రాహుల్‌గాంధి ప్రధాని అయితాడా అని ప్రశ్నించారు. ఇండియా కూటమిలో రాహుల్‌గాంధీనే ప్రధాని అభ్యర్థిగా ఒప్పుకోవడం లేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 12 స్థానాల్లో బిజెపి తప్పక గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు స్థలాలను పరిశీలించిన కలెక్టర్లు, ఎస్పీలు

నారాయణపేట ప్రతినిధి,మార్చి 07 ప్రభాతవార్త : రాబోయే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్‌లు గురువారం కర్ణాటకరాష్ట్రం, యాద్గిర్ జిల్లా కలెక్టర్ డా.బి.సుశీల, జిల్లా ఎస్పీ జి.సంగీతలతో కలిసి సంయుక్తంగా అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, వాటికి అను వైన స్థలాలను పరిశీలించారు. ముందుగా నారాయణపేట కలెక్టర్, ఎస్పీలు నారాయణపేట మండలంలోని ఎక్లాస్‌పూర్ చెక్‌పోస్టు వద్దకు చేరుకోగా అక్కడికి కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ జిల్లా నుంచి గుర్మిట్కల్ మీదుగా ఎక్లాస్‌పూర్ చెక్‌పోస్టుకు వచ్చిన యాదగిరి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి నారాయణపేట కలెక్టర్, ఎస్పీలు అక్కడి చెక్‌పోస్టుతో పాటు ఎర్రగుట్ట చెక్‌పోస్టును పరిశీలించారు. అనంతరం నారాయణపేట మండలంలోని జిలాల్‌పూర్ చెక్‌పోస్టును అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రంలో కడెచూర్ సరిహద్దులో ఉన్న చెక్ పోస్టుల స్థలాలను పరిశీలించారు. జిల్లా పరిధిలోని చేగుంట, ఉజ్జెల్లి, కృష్ణ బ్రిడ్జి పరిశీలించి త్వరలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం, బంగారం, ఇతర విలువైన వస్తువుల రవాణా జరగకుండా చెక్ పోస్టులు ఏర్పాటుచేసి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్‌లు, ఎస్పీలు ఇరు రాష్ట్రాల పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అలాగే చెక్‌పోస్టుల దగ్గర పోలీస్‌తో పాటు ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉండి విస్తృతంగా తనిఖీలు చేయాలని చెప్పారు. చెక్ పోస్టులలో ఉండే అధికారులు, సిబ్బందికి తగిన వసతి సౌకర్యాలు కల్పించలని అక్కడి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య, యాద్గిరి డిఎస్పీ అరుణకుమార్‌కౌర్, సిఐలు రామ్‌లాల్, భగవంత్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నవీద్, భాగ్యలక్ష్మిరెడ్డి, నారాయణపేట, మాగనూరు తహసిల్దార్‌లు పాల్గొన్నారు.

చెక్ పోస్టులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీలు

మున్సిపాలిటీ అవినీతిపై కౌన్సిలర్ల ఆరోపణలు అవాస్తం..

మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్

అమరచింత మార్చి 7 ప్రభాతవార్త: మున్సిపాలిటీలో 18 కోట్ల నిధులలో తొమ్మిది కోట్ల అవినీతి జరిగిందని మున్సిపల్ కౌన్సిలర్లు విజయరాములు, రాజశేఖర్‌రెడ్డి, మంగ లావణ్య, సింధుజ, ఉష, ఆరోపించిన ఆరోపణలు అవాస్తమని అవినీతి జరిగినట్లు రుజువు చేస్తే బహిరంగచర్చకు సిద్ధమని అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, ఒకటో వార్డు కౌన్సిలర్, లక్ష్మి, ఐదో వార్డు కౌన్సిలర్ , బిఎస్ రాజకుమార్ అన్నారు. గురువారం రాత్రి మున్సిపల్ చైర్‌పర్సన్ స్వగృహం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు నుండి పట్టణ అభివృద్ధికి 10 కోట్లు నిధులు వచ్చాయని గతనాలుగు సంవత్సరాల నుండి పట్టణ ప్రగతి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మున్సిపాలిటీ సంబంధించిన పనులు జరిపామని వారు తెలిపారు. మున్సిపాలిటీకి వచ్చిన నిధులు 10 కోట్లలో 9 కోట్ల 77 లక్షలు పట్టణ అభివృద్ధికి ఖర్చు చేశామని వారు తెలిపారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పై అవిశ్వాసం తీర్మానం పెట్టడానికి అవినీతి సాకుతో ఐదు మంది కౌన్సిలర్లు మాపై అవినీతి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని వారు హితవు పలికారు. మున్సిపాలిటీకి వచ్చిన నిధులు 10 కోట్లు అయితే 18 కోట్లు కౌన్సిలర్లు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. అమరచింత మున్సిపాలిటీకి 10 కోట్లు నిధులు వస్తే 9 కోట్ల అవినీతి ఎలా జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ కౌన్సిలర్లను ప్రశ్నించారు. అమరచింత మున్సిపాలిటీలో జరిగిన అవినీతి నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధమని ఆమె సవాల్ విసిరారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్

సమద్ కుటుంబానికి ఆర్థిక సాయం

అందజేసిన గద్వాల్ ఫుట్బాల్ అసోసియేషన్ క్రీడాకారులు...

గద్వాల మార్చి 7 ప్రభాతవార్త : ఇటీవల రోడ్డు ప్రమాదంలో సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారుడు సమద్ మృతి చెందడంతో గురువారం వారి కుటుంబ సభ్యులకు గద్వాల్ ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకటరాములు,ప్రవీణ్ సేవా సమితి అధ్యక్షుడు ఇండికా శివ వారికి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థికసాయం అందజేయడం జరిగింది.అలాగే చనిపోయిన సమద్ కొడుకుకు ఉచితంగా పదోతరగవరకు చదివించే బాధ్యత గద్వాల్ ఫుట్బాల్ అసోసియేషన్ తీసుకుంటుందని బండల వెంకటరాములు అన్నారు.ఫుట్బాల్ సీనియర్‌క్రీడాకారులు ఎర్రవల్లి సరస్వతిస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి గోవర్ధన్‌రెడ్డి సంవత్సరానికి 10,000చొప్పున పదవతరగతి చదివే వరకు ఇస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లాసెక్రటరీ విజయ్‌కౌన్సిలర్ బండల పాండు,సీనియర్ క్రీడాకారులు రమణ,జగన్,రాజారెడ్డి,తెలుగు కేశవ్,శ్రీధర్ తదితరులు ఉన్నారు.

క్లోరినేషన్ చేసి తాగునీటిని సరఫరా చేయాలి..

జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

నారాయణపేట ప్రతినిధి, మార్చి 07 ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని స్థానిక జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని విసి హాల్లో ఏర్పాటు ఎంపిడిఓలు, మిషన్ భగీరథ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారిగా బల్క్ నీటి సరఫరా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో సమస్యలుంటే స్థానిక నీటి వనరులను ఉపయోగించుకుని నీకు నేను సరఫరా చేయాలని, అందుకోసం మోటార్ల మరమ్మతులు, పైప్‌లైన్‌ల ఏర్పాట్లకు ఎస్‌డిఎఫ్ నిధులను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ నెల 15లోపు జిల్లాలో ఎక్కడా తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలు లేకుండా అన్నింటిని పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

ఒబేదుల్లా కొత్వాల్‌కు శుభాకాంక్షలు ..

బాలానగర్,మార్చి 07 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్‌గా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్‌కు పలువురు బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఓబిసి జిల్లా ఛైర్మన్ తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నేత నందీశ్వర, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాసుయాదవ్, రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, భాస్కర్‌గౌడ్, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనార్టీ ఛైర్మన్‌కు సన్మానం..

మహబూబ్‌నగర్, మార్చి 7, ప్రభాతవార్త : రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఛైర్మన్‌గా ఎన్నికైన దీపక్‌జాన్ గురువారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉమ్మడి పాలమూరుకు చెందిన పలువురు నాయకులు సన్మానించారు. మహబూబ్‌నగర్ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బండ సునీల్ ఇతర నాయకులతో కలిసి రాష్ట్ర మైనార్టీ కార్యాలయంలో దీపక్‌జాన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి బొకే అందజేశారు.అనంతరం సునీల్‌మాట్లాడుతూ వెనకబడిన క్రిస్టియన్ మైనార్టీలకు సహకారం అందించాలని వారి అభ్యున్నతికి ప్రోత్సాహకం అందించాలని కోరారు. కార్యక్రమంలో సుజయ్, ప్రశాంత్,టైటస్ రాజేందర్,శాంసన్,మ్యారడోనా పాల్గొన్నారు.

మానవత్వం చాటిన స్నేక్ సొసైటీ కృష్ణ సాగర్

వనపర్తి టౌన్,మార్చి 7,ప్రభాతవార్త : వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని డాక్టర్.చైతన్య గౌడ్ సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షులు చీర్ల.కృష్ణ సాగర్‌కి తెలపగా తక్షణమే స్పందించిన సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులను, స్నేహితుల ద్వారా,రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 30 యూనిట్ల రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకు కు అప్పగించడం జరిగింది.మానవత్వం చాటిన మానవవాది కృష్ణ సాగర్‌ను డీహెచ్‌ఎంఓ జయచంద్ర. ప్రముఖ న్యాయవాది ఆర్.హేమ వర్ధన్ రెడ్డి,ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్ గోనూర్ యాదగిరి, స్నేహితులు కృష్ణ సాగర్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుమార్ గోపాల్, సాయి,దేవేందర్,ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి..

మున్సిపల్ కమిషనర్ కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం..

అమరచింత,మార్చి 7,ప్రభాతవార్త : మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కమ్యూనిటీ భవనం ఏర్పాటుకోసం మున్సిపల్ అధికారులు స్థలం కేటాయించాలని గురువారం అమరచింత మున్సిపల్ కమిషనర్ కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మహంకాళి విష్ణు మాట్లాడుతూ,అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఆత్మకూర్ మరికల్ ప్రధాన రోడ్డు పక్కల ప్రభుత్వ స్థలం ఉన్నదని దేశం కోసం అనేక త్యాగాలు చేసిన మాజీ ప్రధాన మంత్రి స్వీర్గీయ ఇందిరాగాంధీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం ఇవ్వాలని ఆయన మున్సిపల్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు కడియాల యాదగిరి,చిన్న,సూర్య కమల్,తదితరులు ఉన్నారు.

కంటి వైద్య శిబిరానికి ఉచిత రవాణా సౌకర్యం..

ఉప్పునుతల,మార్చి07 ప్రభాతవార్త : నేత్ర చికిత్సలో ప్రసిద్ధి గాంచిన శంకర నేత్రాలయ చెన్నై, అనూష ప్రాజెక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి ఉప్పునుంతల నుంచి బయలుదేరే వారికి ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ కొత్త చిన్నజంగిరెడ్డి తెలిపారు.కంటి పరీక్షలకోసం వారు సూచించిన ఫోన్ నంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు.ఈనెల 9నుంచి ప్రారంభమయ్యే కంటిపరీక్షలకోసం వెళ్లేవారికి స్థానిక పోచమ్మ చౌరస్తా వద్ద నుంచి ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

తేరు నిర్మాణానికి ప్రత్యేక పూజలు..

ఉప్పునుంతల,మార్చి 07 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర ఆలయంలో గురువారం తేరు (రథం) నిర్మాణానికి ప్రత్యేక పూజలు చేశారు. కేదారేశ్వర ఆలయంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించడానికి నూతనంగా రథం (తేరు) ప్రజల భాగస్వామ్యంతో నిర్మాణ కార్యక్రమం చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, వంట గదులు ఏర్పాటుతో పాటు రథోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు తేరు నిర్మాణ పనులు ప్రారంభించారు. పూజారులు శ్రీనివాస్ శర్మ, టిఎన్ అశోక్‌చార్యులచే పూజలు జరిపించారు. పూజ కార్యక్రమంలో కట్ట చంద్రా రెడ్డి, కట్ట నారాయణ్‌రెడ్డి, కొత్త పెద్దజంగరెడ్డి, కట్ట చిన్న జనార్దన్‌రెడ్డి, కొత్త చిన్నజంగిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి కుమార స్వామి, కర్నాటి సత్యం, కుదిరే కృష్ణయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ సూరం నారాయణ్‌రెడ్డి, కమ్మరి శేఖరచారి, కొత్త అచ్యుతారెడ్డి, కట్ట మల్లారెడ్డి, తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి, తిప్పర్తి శేఖర్‌రెడ్డి, తిప్పర్తి అభిలాష్‌రెడ్డి, బంధం బాలకృష్ణ పాల్గొన్నారు.

జడ్చర్ల కోర్టులో మహిళా దినోత్సవం..

జడ్చర్ల, మార్చి7, ప్రభాతవార్త: జడ్చర్ల న్యాయస్థానంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదులు, మహిళా కోర్టు సిబ్బంది సన్మానించారు. మహిళ ల సేవలను కొనియాడారు. స్త్రీ శక్తి ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించా లన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి లక్ష్మి, అడిషనల్ కోర్టు న్యాయమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వే శ్వర్, న్యాయవాదులు సాహితీరెడ్డి, శంకరాచారి, రాములు, తిరుపతి, శ్రీను, శిరీష్‌కుమార్, పురుషోత్తం, అఫీజ, కైకేయి, కైసర్, కరుణ, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రయోజనాలు కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్..

స్థానిక సంస్థల, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పట్టణ పార్టీ నాయకులతో మాజీ మంత్రి సమావేశం

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి

వనపర్తి ప్రతినిధి మార్చి 7 ప్రభాతవార్త: తెలంగాణ ప్రయోజనాలు కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహం ఆవరణలో పట్టణ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల ఎన్నికలలో జరిగిన తప్పిదాలను సరిది ద్దుకోని రాబోవు స్థానిక సంస్థల ఎంఎల్‌సి పార్ల మెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. అమలు కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజ లలో విశ్వాసం కోల్పోయిందని అన్నారు. దళిత బహుజనులు అభివృద్ధి కోసం బి.యస్.పితో పొత్తు పెట్టుకోవడం జరిగిందని ఈ రెండు నెలలు నాయకులు కార్యకర్తలు ప్రజలలో నిత్యం కలిసి ఉండాలని అన్నారు. రెండు జాతీయ పార్టీలు బిఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసుకుని చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని తెలంగాణ ప్రయో జనాల కోసం కెసిఆర్ నాయకత్వం నిలపుకోవ లసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. నాయకుల కార్యర్తల పనితీరుపై నేను పూర్తి విశ్వాంసంతో ఉన్నాని మీరు కూడా అంతే విశ్వాస ముతో పని చేసి మన నియోకవర్గంలో మెజారిటీ సాధించాలన్నారు.పట్టణ పార్టీ సమావేశములో ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలకు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం విజయవంతం చేసినందుకు పేరు పేరున ధన్యవాదాలను మాజీ మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలు అంటే భయం కాదు అభయం న్యాయమూర్తి వెల్లడి

అవగాహన సదస్సుకు హాజరైన మహిళలు

ఆత్మకూరు,మార్చి 7,ప్రభాతవార్త : సమాజంలో అమ్మాయిలు అంటే తల్లిదండ్రులకు భయం కాదని అభయమనే పరిస్థితి కల్పించాలని ఆత్మకూర్ సివిల్ జడ్జి న్యాయం మూర్తి శిరీష వెల్లడించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రోజు ఆత్మకూర్ న్యాయశాఖ వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే మార్పు సాధ్యమవుతుందని పురుషులతో సమానంగా అన్నిరంగాలలో దూసుకుపోతున్న మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనాఉందని ఆమె విజ్ఞప్తిచేశా రు.చట్ట సభలో 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న విషయాన్ని గుర్తుంచుకొని మహిళలు రాజకీయంగా కూడా ఎదిగేందుకు తమవంతు పాత్ర పోషించాలని ఆశాభవం వ్యక్తం చేశారు.ఈఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్‌కార్యాలయ ఆవరణలో అవగాహనసదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే మార్పు సాధ్యమవుతుందని పురుషులతో సమానంగా అన్ని రంగాలలో దూసుకుపోతున్న మహిళలను ప్రోత్సహించాల్సి అవసరం ఎంతైనా ఉందని ఆమె విజ్ఞప్తి చేశారు.చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న విషయాన్ని గుర్తుంచుకొని మహిళలు రాజకీయంగా కూడా ఎదిగేందుకు తమ వంతు పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్,అధ్యక్షత వహించగా న్యాయవాదులు నారాయణ గౌడ్ అశోక్ కుమార్,జెకె రాములు,తిప్పారెడ్డి,భాస్కర్ రెడ్డి,ముక్తేశ్వర్ తదితరులతో పాటుగా లోకదాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితంగా భూముల క్రమబద్ధీకరణ చేయాలి..

కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్,మార్చి 07 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా భూముల క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్లాట్‌లకే కర్మబద్ధీకరణ ఉచితంగానే చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుత మంత్రి వర్గంలో ఉన్న బట్టివిక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సీతక్క ఇదే విషయం చెప్పారని ,కానీ నేడు ప్రభుత్వం రుసుము నిర్ణయించడంతో పాటు మార్చి చివరి వరకు చెల్లించాలని ఒత్తిడి తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భూముల క్రమబద్ధీకరణ పథకం కింద మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో 2 లక్షల 59 వేల మంది కుటుంబాలపై ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక భారం మోపింది ఆరోపించారు. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో 1.95 లక్షల మంది, గ్రామ పంచాయతీలలో 64వేల మంది ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే ఎల్ఆర్ఎస్ రద్దు చేసి ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మేలు జరిగే విధంగా చూడాలని కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి శంకర్‌కు వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మున్సిపల్ డిప్యూటి ఫ్లోర్ లీడర్ రవికిషన్‌రెడ్డి, కౌన్సిలర్లు వేదావత్, అనంతరెడ్డి, రాము, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణమోహన్, సీనియర్ లీడర్ పాల సతీష్ ఉన్నారు.

బిసిలకే బిజెపి ఎంపి సీటు కేటాయించాలి..

బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ సాగర్

మహబూబ్‌నగర్,మార్చి 07 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బిసిని ప్రకటించాలని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్‌సాగర్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్ టిఆర్ఎస్ తమ అభ్యర్థులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రకటించడం జరిగిందని మిగిలిన భారతీయ జనతా పార్టీ తమ ఎంపి అభ్యర్థిగా బిసి నాయకుడు అయిన శాంతికుమార్‌కు సీటు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ అభ్యర్థులుగా రెడ్డిలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలు ఈసారి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో ఈసారి బిసిల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈసారి మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థిగా శాంతికుమార్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. శాంతికుమార్‌కు ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించేంత వరకు బిసి సమాజం మొత్తం వెన్నంటి ఉంటుందన్నారు. బిసిలను విస్మరించి ఓటు వేసే యంత్రాలుగా వాడుకుంటున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో కొత్త శకానికి నాంది పలికి బిసి జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యంసాగర్, బిసి జర్నలిస్టు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.సత్యం పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ..

ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జి.చిన్నా రెడ్డి

వనపర్తి టౌన్,మార్చి 7,ప్రభాతవార్త : పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లేల చిన్నారెడ్డి హాజరయ్యారు.గురువారం వనపర్తి తిరుమలయ్య గుట్ట సమీపంలోని రేడియంట్ హైస్కూల్ ఆవరణలో చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అద్దాలు పంపిణీ చేసి,ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు జిల్లెల్ల ఆదిత్య రెడ్డి,వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి,పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,వెంకటనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సహదేవ్ యాదవ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దివాకర్ జనుపల్లి మహేశ్వర్ రెడ్డి,కృపాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి సాయి రెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి,రత్న కుమార్ రెడ్డి,కృష్ణ కుమార్ రెడ్డి, పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి నిధులు పెంచాలి..

కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

అమరచింత,మార్చి 7,ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,అజయ్ డిమాండ్ చేశారు.గురువారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు బడ్జెట్లో 66 వేల కోట్లు కేటాయించడం అన్యాయమని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల బడ్జెట్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.వేసవికాలంలో గ్రామాలలో పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలకు 200 రోజుల పని దినాలు పెంచాలని అలాగే రోజుకు 600 కూలి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశంలో టెంటు,ఫస్ట్ ఎయిడ్ బాక్స్,ఓ ఆర్ ఎస్ ఫ్యాకెట్లు,మంచినీటి వసతి కల్పించాలని జీవో ఉన్న అధికారులు అమలు చేయడం లేదని తక్షణమే ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జానకమ్మ,కురుమన్న,రాములు,రఘు,సంజీవులు,శివమ్మ,తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 శిక్షణ కోచింగ్ దరఖాస్తూ గడువు పొడగింపు..

గద్వాల మార్చి 7 ప్రభాతవార్త : టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు కోచింగ్ దరఖాస్తుకు గడువు తేదిని పొడగిస్తున్నామని జోగులాంబ గద్వాల బి.సి స్టడీ సర్కిల్ సంచాలకులు టి.ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు.జోగులాంబ గద్వాల్ కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం వెనకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో బి.సి స్టడీ సర్కిల్ నందు టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉచిత శక్షణకు డిగ్రీ అర్హత కలిగిన జోగులాంబ గద్వాల్,వనపర్తి జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ,యువకులు ఈ నెల 12న సా.5 గంటలలోగా మొదటి రైల్వేగేట్ దగ్గర బి.సి స్టడీ సర్కిల్,జోగులాంబ గద్వాల్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తూ చేసుకోవలనుకున్నారు.ఈ నెల 9,10 తేదిలలో కూడా బి.సి స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడుతుందని అన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క కుటుంబ వార్షిక ఆదాయం రూ.5లక్షలు మించరాదని,దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క యస్.యస్.సి ఇంటర్,డిగ్రీ,క్యాస్ట్,లేటెస్ట్ ఆదాయం,ఆధార్ కార్డ్,2 ఫోటోలు తీసుకొని నేరుగా బి.సి స్టడీ సర్కిల్‌లో దరఖాస్తు చేసుకోవలన్నారు.అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్,డిగ్రీ లో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుంది.అమలులో ఉన్న నిబందనల ప్రకారం స్టడీ మెటీరియల్ అందిస్తామని మరిన్ని వివరాల కోసం ఫోన్‌నెంబర్ 08546-293022,99085 60268 నంబర్‌లకు సంప్రదించాలనన్నారు.లేదా టి.టి.యస్ బిల్డింగ్,పాతయల్.ఐ.సి ఆఫీసు,మొదటి రైల్వే గేట్ దగ్గర,గద్వాల్ టౌన్,జోగులాంబ గద్వాల నందు ఆఫీసు వేళలలో సంప్రదించాలనన్నారు.

అంబేద్కర్ ఓవర్సీస్ అర్హులైన అభ్యర్థులు

దరఖాస్తు చేసుకోండి:ఏఎస్ డబ్ల్యూఓ శ్వేతా

గద్వాల ప్రతినిధి మార్చి 7 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా యందు 2024-25 విద్యా సంవత్సరమునకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుటకు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యం.శ్వేతా ప్రియదర్శిని ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుటకు ఆర్థిక సహాయం అందించుటకు ఉత్తీర్ణత సాధించిన వారు యు.కె,యు.ఎస్.ఏ, కెనడా,ఆస్ట్రేలియా,జర్మనీ, జపాన్, ఫ్రాన్స్,నూజిలాండ్ సింగపూర్‌దేశాలలో పేరొందిన విశ్వ విద్యాలయంలో చదువుటకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరనైనది. ఆసక్తి గల అభ్యర్థులు, వెబ్‌సైట్ నందు ఈ నెల 31 లోపల ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు.

నాగవరం పీఏసీఎస్‌లో వీగిపోయిన అవిశ్వాసం

వనపర్తి ప్రతినిధి మార్చి 7 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని నాగవరం పీఏసీఎస్ పాలకవర్గంపై అవిశ్వాస తీర్మానం వీగిపో యింది. గురువారం అవిశ్వాస తీర్మానం పై ప్రత్యేక సమావే

బాధిత కుటుంబానికి పరామర్శ

వనపర్తి టౌన్ మార్చి 7 ప్రభాతవార్త : వనపర్తి పట్టణములో వివిధ కారణాల వల్ల మరణించిన పలువురి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన వాకిటి శ్రీధర్,రమేష్‌గౌడ్ వారి కుటుంబసభ్యులను ఓదార్చారు వారికి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు.పామిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి అప్పుల బాధలు బరించలేక ఆత్మహత్య చేసు కున్నారు.అదేవిధంగా ఆంకుర్ గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి అనారో గ్యంతో మరణించారు.రాంనగర్ కాలనీకి చెందిన మనోహర్‌గౌడ్ తండ్రి సుధాకర్‌గౌడ్ మరణించడం జరిగింది. వీరికి బిఆర్ఎస్ పార్టీ తరపున నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. శ్రీధర్ వెంటపట్టణ అధ్యక్షులు రమేష్‌గౌడ్,పుట్టపాక మహేష్, ప్రవీణ్, విట్టాశశివర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

చిన్నారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కొత్తకోట మార్చి7 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో రేడియంట్ కాన్సెప్ట్ స్కూల్ దగ్గర రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లేల చిన్నారెడ్డిని కొత్త కోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరపు బిచుపల్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. తదనంతరం చిన్నాన్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నలేని సేవలు అందించారని, ఆయన సేవలు మరువలేనివని, రానున్న రోజుల్లో మరింత సేవలు అందిస్తారని బీచుపల్లి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీప్రవేశపెట్టినా ఆరుగ్యారెంటీలను ప్రజలకుచేరే విధంగా నాయకులందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరపు రాములు, నాగరపు రాజకుమార్, బీచుపల్లిగౌడ్, ఖాదర్,యండి అతిక్, వడ్డేకృష్ణ, సోషల్ మీడియా బోందల ప్రశాంత్, రానా తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన ఎంఈఓ

నారాయణపేట ప్రతినిధి,మార్చి 07 ప్రభాతవార్త: జిహెచ్ఎం అనిల్‌గౌడ్, ప్లానింగ్ కోఆర్డినేటర్ నాగార్జునరెడ్డికార్యక్రమంలో బిసి కాలనీవాసులు భీమేష్, కృష్ణయ్య సారథ్యంలో హైమావతి, సునిత ఎంఐఎస్ కోనేటి శ్రీని వాస్, కంప్యూటర్ ఆపరేటర్ అల్తాఫ్, సిపిఎస్ ప్రధానోపాధ్యాయులు బాలప్ప48 మందివిద్యార్థులు పాల్గొన్నారు.ప్రస్తుతానికి తాత్కాలిక పాఠశాల అయిన కలెక్టర్ చొరవతో వచ్చే జూన్‌నాటికి శాశ్వత పాఠశాలగా మార్చాలని కాలనీ వారు ఊరికినాలుగు కి.మీ. దూరంలో ఉన్నా మా కాలనీకి గత 30 సంవత్సరాల నుంచి ఎవరూ చేయనటువంటి ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాలతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా అధికారులు తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

లింగాల,మార్చి 07 ప్రభాతవార్త: కోమటికుంట పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. విద్యార్థులు చాలా చక్కగా తయారై పాఠశాలలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న తీరు పలువురిని ఆకట్టుకుంది. పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా డి.నందిని,విద్యాశాఖ మంత్రిగా జి. నాగేందర్, జిల్లా కలెక్టర్‌గా డి.సంధ్య, స్థానిక ఎమ్మెల్యేగా జి. సుజాత, జిల్లా విద్యాధికారిగా సిహెచ్ సిరి,ఎంఈఓగా సిహెచ్ వైష్ణవి,ప్రధానో పాధ్యాయులుగాజి.పల్లవి,ఛాత్రోపాధ్యాయులుగాబి.వరుణ్,డి.లోకేశ్వరి,పి.కావేరి, జి. స్వాతి,జి.శృతి,జె.దీపిక,లోకేశ్వరి,దివ్యశ్రీ,పల్లవి,సాయికీర్తి,శరణ్య, పీఈటిలుగా శివరాం,వెంకటేష్,అరింద్,జి.రాఘవేందర్‌లు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు.పాఠశాల ఉపాధ్యాయులు కె.తిరుపతి, ఎ.విజయ్, పి.అనిల్, అంగన్‌వాడి టీచర్ కె. సువర్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భ్రమరాంబికా మల్లికార్జున స్వామివారి పల్లకిసేవా ఊరేగింపు

లింగాల,మార్చి 07 ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలోని నెల్లికొండపై ఉన్న శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి ఏటా శివాలయం నుంచి భ్రమరాంబికా, మల్లికార్జునస్వామి వారిని పల్లకిసేవ ఊరేగింపు నిర్వహిస్తారు. ఈసంవత్సరం కూడా గురువారం భ్రమరాంబికా, మల్లికార్జున స్వామి వారిని పల్లకి సేవా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు భ్రమరాంబికా బోనాలు తలపై ఎత్తుకొని పురవీధుల్లో ర్యాలీగా వచ్చి గ్రామ దేవత అయిన బొడ్రాయిదర్శనం అనంతరం శివాలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహాశివరాత్రి ఉత్సవాలు గురుస్వామి పర్వతాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శివాలయంలో శివస్వాముల ఇరుముడి కార్యక్రమం ఉంటుందని గురుస్వామి పర్వతాలు తెలిపారు. కార్యక్రమంలో శివస్వాములు శ్రీనివాసులు,వెంకటయ్య,ఆంజనేయులు, అభి, కిరణ్ శివస్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

నారాయణపేట ప్రతినిధి, మార్చి 07 ప్రభాతవార్త : మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో కొంత మంది డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్దనుండి 3,200, మూడు సెల్‌ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా మాగనూరు ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు జి. వెంటయ్య కొత్తపల్లి, పెద్దపల్లి శంకరప్ప కొత్తపల్లి, మంగలి సురేష్ కొత్తపల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-భూత్పూర్ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి

భూత్పూర్,మార్చి7,ప్రభాతవార్త: అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసిసమన్వయంతో పనిచేయాలని భూత్పూర్ మండల పరిషత్ చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి అన్నారు.గురువారం జరిగిన భూత్పూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కదిరే మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని యుద్ధప్రాతిపదికన తొలగించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండల ప్రతి అధికారి గౌరవ ఎంపిటీసీ సభ్యులతో కలిసి

భూత్పూర్ మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి

సమావేశానికి హాజరైన ఎంపిటీసీలు,అధికారులు

సమన్వయ పరుచుకుని సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో విద్య,వ్యవసాయం,ఆరోగ్యం,మిషన్ భగీరథ వంటి సమస్యల్ని సభ్యులు సభా దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎంపిపి సాధ్యమైనంతవరకు గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఎంపిపి నరేష్‌గౌడ్,కోఆప్షన్ సభ్యుడు మొహ్మద్‌ఖాజ,ఎండిడీఓ ప్రభాకర్,ఎంపిఓ శ్రీదేవితో పాటు ఎంపీటీసీలు రజిత, నిర్మల,రమణి, వెంకటేశ్వరి,పుల్లయ్య, ఊషయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

గృహ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న గృహ కార్మికులు

వనపర్తి టౌన్,మార్చి 7,ప్రభాతవార్త: గృహ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి అని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గృహ కార్మికుల అధ్యక్షురాలు జయ భారతి మాట్లాడుతూ గృహ కార్మికులు కాలంతో పోటీ పడుతూ ఉరుకులు పరుగుల జీవితం గడుపుతున్న ఉద్యోగులకు ఇంటి పనులు చేసుకోవడం కొంచెం కష్టమే,అలాంటివారికి హోం మెయిడ్ తప్ప నిసరి.అని అన్నారు.సృష్టికి మహిళాఅని మహిళలు మార్పులువస్తే ప్రపంచాని ఏలచ్చు అని ప్రతి ఇంటిలో మహిళా ఓపిక సహనం ఉండా లని మన పిల్లలలో క్రమశిక్షణ కలిగి ఉండాలి అంటే ఇంటి యజమా నురాలు సరిగ్గా ఉంటే ఇంటిలో ఎలాంటి గొడవలు కాకుండా ఉంటాయని తెలిపారు. అయితే తమకు డిమాండ్ ఉన్నా జీతం మాత్రం 7వేలు లోపే ఉంటుందని వాపోతున్నారు.నెలకు రూ.10 వేలు ఇప్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఏండ్లుగా ఇదే పనిలో ఉంటున్నా కుటుంబంగడపడం కష్టంగాఉంటోందని,ఈఎస్ఐ,పెన్షన్సౌకర్యాలు కల్పించాలని వీరికి వారాంతపు సెలవు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తమతో పనిచేయించుకుంటున్నారు కానీ జీతం పెంచడం లేదని గృహ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజుకి 8గంటలకు పైగాపని చేయించుకుంటూ చాలీచాలని జీతాలు ఇస్తున్నారని వాపోతున్నారు.కొన్నేళ్లుగా పనిచేస్తున్న వయసుపై బడిన వారినితీసేసి,మిడిల్ ఏజ్ వారిని పెట్టు కుంటున్నారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.ఇలాగైతే ఓల్డేజ్వర్కర్లు ఎలా బతుకుతారని డొమెస్టిక్ వర్కర్స్ అసోసియేషన్ఆవేదన వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వం పరంగా ఇందిరమ్మఇండ్లు కేటాయించాలని,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతోంది.గ్రేటర్వ్యాప్తంగా దాదాపుఐదారు లక్షలమంది డొమెస్టిక్ వర్కర్లు ఉండగా,లక్షన్నరమందికి పైగా అసోసియేషన్‌లో సభ్యులు గా ఉన్నారు. వీరంతా తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కారాల పైచర్చించుకుంటున్నారు.ఈకార్యక్రమంలో గృహ కార్మికులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్,బీఎస్పి కలిసి కాంగ్రెస్‌తో కొట్లాడుతాం..!

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా ముందుకు : బీఎస్పి జిల్లా అధ్యక్షులు అతీక్ రహమాన్

గద్వాల, మార్చి7 ప్రభాతవార్త: బీఆర్ఎస్,బీఎస్పి కలిసి కాంగ్రెస్ తో కొట్లాడుతామని బీఎస్పి జిల్లా అధ్యక్షులు అతీక్ రహమాన్ అన్నారు.పార్లమెంట్ ఎలక్షన్‌లో కలిసి పోటీ చేయునట్లు ఆయన తెలిపారు.అతిక్ రహమాన్ మాట్లాడుతూ బీఆర్ఎస్,బీఎస్పి పొత్తును ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు.రాజ్యాంగ రక్షణ కొరకై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్,బీఎస్పి నాయకులు కలిసి పనిచేసే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం అనీ రెహమాన్అన్నారు.గద్వాల్ జిల్లాలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అందరిని కలిసి జడ్పీటీసి లను,ఎంపీటీసీలను మాజీ సర్పంచ్‌లను అందరిని కలిసి నాగర్‌కర్నూలు పార్లమెంటు అభ్యర్థిని బారి మెజారిటితొ గెటిపించుకుంటామని రెహమాన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మని కుమార్ జిల్లాఉపాధ్యక్షుడు,గద్వాల్ నియోజకవర్గఇంచార్టి బండారి సునంద్, ఉపాధ్యక్షుడు సవారన్నా, వెంకట్ కార్యదర్శి,అశోక్,గద్వాల్ మండల్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అతీక్ రెహమాన్

గత బకాయిలు చెల్లిస్తే లెప్రసీ సర్వే కొనసాగిస్తాం

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్

బిజినేపల్లి,మార్చి07 ప్రభాతవార్త: ఆశా వర్కర్లు గతంలో నిర్వహించిన లెప్రసీ సర్వేకు గతంలో చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వకపోగా మళ్లీ లెప్రసీ సర్వే కొనసాగించాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరైన నిర్ణయం కానది ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కమిటి డిమాండ్ చేసింది. గతంలో చేసిన పనికి వెంటనే డబ్బులు చెల్లించాలని ఆశా వర్కర్స్ జిల్లా కమిటి డిమాండ్ చేస్తూ పాలెం మెడికల్ ఆఫీసర్‌కు గురువారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వైద్య రంగంలో కానీ మరి ఇతర కార్యక్రమంలో గాని అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్నికల నిర్వహణలో లెప్రసీ సర్వేలో ప్రతి విషయంలో ఆశావర్కర్ల సేవలు వినియోగించుకుంటూ వారికి డబ్బులు చెల్లించకుండా పని చేయించుకోవడం అధికారులకు తగదని చెప్పారు. ఇలాంటి నిర్ణయాలు సరైనవి కాదనిచేసిన పనికి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో రెండు దఫాలుగా లెప్రసీ సర్వే ఆశా కార్యకర్తలు, వాలంటీరీ ఇద్దరు కలసి 14 రోజులు సర్వే నిర్వహిస్తే అప్పుడు నిర్వహించిన రెండు సర్వేలకు డబ్బులు చెల్లించకపోగా ఒక్కో ఆశా కార్యకర్తకు రూ. 2100 రావాల్సి ఉన్న మళ్లీ సర్వే చేయమనడం ఎంతవరకు అని వారు అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం మాత్రం ప్రతి పథకానికి నిధులు కేటాయిస్తుంటే ఆ నిధులు క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికి మాత్రం ఇవ్వకుండా మొండిచేయి చూపిస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా గతంలో నిర్వహించిన ప్రతి సర్వేకు డబ్బులు చెల్లించాలని లేకుంటే సర్వే చేయబోమని అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు శశికళ, వరలక్ష్మి, జయమ్మ,షమీం, పార్వతి, కృష్ణవేణి, శ్రీదేవి, విజయనిర్మల పాల్గొన్నారు.

పాలెం మెడికల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

నాయకుల అండదండలతో ఇసుక అక్రమ దందా?!

- అనుమతులున్నాయని రు.లక్షలు గడిస్తున్న దళారీలు..

- తాటికొండలో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసిన భూత్పూర్ ఎస్సై

భూత్పూర్,మార్చి 7,ప్రభాతవార్త: గ్రామాల్లో కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఇసుక దందా మూడు పువ్వులు..ఆరుకాయలుగా సాగుతోంది. భూత్పూర్ మండలంలోని కప్పెట,తాటికొండ,రావులపల్లి, అమిస్తాపూర్‌లలో ఇసుక దందాజోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. డబుల్ బెడ్ ఇళ్ల పేరుతో నామమాత్రపు ఒకటి,రెండు ట్రిప్పుల నామ మాత్రపు అనుమతులతో రోజుకు పదుల సంఖ్యలో ఇసుక ట్రాకక్టర్లు నడుస్తున్నాయని విశ్వసనీయ సమాచారం.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమి పట్టనట్టుగా వ్యవహరిస్తుండడంతో ఇసుక దళారీలు రెచ్చిపోతున్నట్లు తెలుస్తోంది.తాజాగా గురువారం మండలంలెని తాటికొండ గ్రామానికి చెందిన తిరుపతయ్య ఆయన కుమారుడు తాటికొండ వాగు నుంచి ట్రాక్టర్ నెంబరు టీఎస్ 06 యుసి3133 నెంబరు గల ట్రాక్టర్‌లో పదుల సంఖ్యల ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తాటికొండ స్టేజి వద్ద పట్టుకుని ట్రాక్టర్‌ను సీజ్ చేసి బొల్లు తిరుపతయ్యపై నమోదు చేసి ట్రాక్టర్‌ను పీఎస్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.స్థానిక నాయకుని అండదండలతో ఈ వ్యవహారం నడుస్తున్నట్లు సమాచారం,సదరు వ్యక్తి తన ట్రాక్టర్‌కు అనుమతులున్నాయని పేర్కొనగా..ఈ విషయమై స్థానిక తహసిల్దార్ రాజును వివరణ కోరగా,ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేవని తహసిల్దార్ రాజు స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బొల్లు తిరుపతయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. సరైన అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలో తాటికొండతో పాటు కప్పెట,మొల్గర,రావులపల్లి, అమిస్తాపూర్‌లలో అక్రమ ఇసుక దందాపై అధికారులు కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఉంది.

తాటికొండ స్టేజి వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న దృశ్యం

జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులతో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

డిఎంహెచ్ఓకు వినతిపత్రం ఇస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగస్తులు

వనపర్తి టౌన్,మార్చి 7 ప్రభాతవార్త: ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైన నేషనల్ హెల్త్ మిషన్ ఎన్‌హెచ్ఎం వివిధ విభాగాలైన సెకండ్ ఏఎన్ఎంలు డీఈఓలు, ఎల్టీలు ఆర్‌బిఎస్ కే సిబ్బంది కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల గత 3 నెలల పెండింగు జీతాలు చెల్లించాలని గురువారం వనపర్తి డిఎం హెచ్ఓకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు రమేశ్‌లు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్‌లో పనిచేస్తున్న డాక్టర్ నుండి కాంటిన్ జెంట్ వర్కర్స్ వరకు అన్ని రకాల క్యాడర్ల కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అందరికి 3 నెలల వేతనాలు లేకపోవడంతో వీరి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 10వ తారీకు లోపల పెండింగు వేతనాలు అన్ని తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. లేని యెడల ఉద్యోగ కార్మికులు అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ ఆర్.బి.ఎస్.కే సిబ్బంది డా.హరీష్, అనిత, కిశోర్, మతిన్, సెకండ్ ఏఎన్ఎంలు కృష్ణవేణి, సుమిత్ర, ల్యాబ్ అసిస్టెంట్లు షాహిన్, డిఈఓలు మదన్, రాఘవేంద్ర , ప్రవీణ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

రేవల్లి,మార్చి 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని కేశంపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 16 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎంఈఓ,గా శిరీష,ప్రధానోపాధ్యా యులుగా పల్లవి వ్యవహరించారు.ప్రతిభ కనబరిచిన వారిలో మొదటి బహుమతి అనిత,ద్వితీయ బహుమతి తేజ,తృతీయ బహుమతి గణేష్, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బాలారాజు శ్రీనివాసఆచారి, టీవెంకటేశ్వర్లు,సురేష్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మార్చి7 ప్రభాతవార్త: మదనపురం మండలం రామన్ పాడ్ గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినో త్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ప్రధానోపాధ్యాయులుగా ఎం పవిత్ర,ఉపాధ్యాయులుగాఎంశృతి,ఎంశ్రావణి,ఎంఅనూష,ఎంశ్రీవాణి, ఎంరాజేశ్వరి,కేఅరుణ,జి గౌతమి,పి ఉదయ్,ఎండి సోమాన్,వి రాకేష్‌లు ఉన్నారు.అనంతరం తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అనుభూతిని పొందారు.ఈసందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.పుష్పలత మాట్లాడుతూ ప్రతి ఏటా విద్యార్థులకు మా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి విద్యార్థులను ప్రోత్స హిస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు పాఠాలు బోధించే ప్రక్రియ విధానాన్ని స్వయం పారిపాలన దినోత్సవం ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరం

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కొత్తకోట,మార్చి7,ప్రభాతవార్త: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ చారి అన్నారు. గురువారం కొత్తకోట మండలం అమడబాకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు నెహ్రూ యువ కేంద్రం మహబూబ్‌నగర్ నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వాలిబాల్ కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థి దశలో క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక.మానసిక ఒత్తిడిని జయించే శక్తి వస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిజి విపి జిల్లా అధ్యక్షులు రవి యాదవ్,నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సా నిఅరవింత్,ఉపాధ్యాయులు నరేష్,పిఈటీ రాధిక,పిఈటీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తకోట,మార్చి 7,ప్రభాతవార్త: కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన రాసమోని వినోద్ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భీమన్న నాయుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి భౌతికాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం 5 వేలు ఆర్థికసాయం చేశారు. అదే విధంగా గ్రామ నాయకులు రావులసురేందర్‌రెడ్డి కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.వీరితో పాటు మాజీ వార్డు సభ్యులు బాజగిరన్న,సాయిలు,ధనుష్,పెద్ద కుర్మయ్య లక్ష్మీ నారాయణ, నాయకులు బాబు,రాజు,అశోక్,రవి,ఉమ,విష్ణు తదితరులు ఉన్నారు.

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్

మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ వెంకట ప్రసాద్

వనపర్తి టౌన్,మార్చి 7,ప్రభాతవార్త: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మాక్ పార్లమెంటరీని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని కేంద్ర క్యాబినెట్ మంత్రులుగా ప్రధాన మంత్రిగా,స్పీకర్‌గా ఎంపీలుగా అవతరించి పార్లమెంటులోని సభా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ప్రతి విద్యార్థికి హక్కులు, నిధుల, విధులు బాధ్యతల గురించి ప్రస్తావిస్తూ మాక్ పార్లమెంటు నిర్వహించి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినారు ఈ కార్యక్రమాలో 800 మంది విద్యార్థులు మరియు డి.ఎస్.ఓ.సుధీర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ వెంకట ప్రసాద్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

21వ రోజు కొనసాగుతున్న దీక్ష

రేవల్లి మార్చి7 ప్రభాతవార్త: రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం శ్రీఎదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరావిపాకుల, కొంకపల్లి 2015లో ముంపునకు గురయింది.కొందరికి పునరావసం డబ్బులు రాలేదు.సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు.21 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 21 రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు.దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు.36 నెలల నుండి తిరుగుతున్న మాకు పునరావసం డబ్బులు,కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించనని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్‌రెడ్డి అన్నారు.అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య

బిజినేపల్లి,మార్చి 07 ప్రభాతవార్త : గురుకుల పాఠశాలలో చదవడం ద్వారా నాణ్యవంతమైనటువంటి విద్యను అందించడంతో పాటు చక్కటి హాస్టల్ వసతి కూడా ఉచితంగా ప్రభుత్వం కల్పిస్తుందని గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు గురువారం పాఠశాల ప్రిన్సిపల్ సుమతి ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు మండల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి అవగాహన తరగతులు నిర్వహించారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 6,7,8,9 తరగతిలో గురుకులాల్లో మిగిలిపోయిన సీట్లకోసం ప్రవేశాలకై ప్రభుత్వం నిర్వహిస్తున్న బిఎల్‌వి సెట్ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని పరీక్షకు హాజరై మంచి ఫలితాలు సాధించి గురుకులాల్లో ప్రవేశం పొందాలని గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్, హుస్సేన్‌రాజు, అశోక్‌చారి వీరితో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చిన్నచింతకుంట,మార్చి 07 ప్రభాతవార్త: ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లిలోని ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను చక్కగా బోధించారు. కౌకుంట్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుమన్ మహరాజ్ చిన్నారుల బోధనలను పరిశీ లించారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో విద్యాబుద్ధులు నేర్చుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. డీఈఓగా కృష్ణవేణి, ఎంఈఓగాశివకుమార్, హెచ్‌ఎంశివకళ, ఉపాధ్యాయులుగా మమత, నవ్యశ్రీ, సాయిచందన, ప్రణవ్, భార్గవి, నందిత, శ్రీలక్ష్మి, లక్ష్మిప్రసన్న, కార్తికేయలు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులురవికుమార్, ఉపాధ్యాయులు సురేందర్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

చిన్నచింతకుంట,మార్చి 07 ప్రభాతవార్త: మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గురువారం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ కింద మంజూరైన ఐదు లక్షలు నిధులతో సిసి రోడ్డు పనులను వేస్తున్నట్లు గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎండి ఖదీర్ తెలిపారు. కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ కమలాకర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శేఖర్, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్లంబింగ్ రాజు, శ్రీనివాసులు, కృష్ణయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కృషి చేద్దాం

బాలానగర్,మార్చి 07 ప్రభాతవార్త: మహిళా ప్రాతినిధ్యం లేని సమాజాన్ని ఊహించడం కష్టం. ఆకాశంలో సగమైన మహిళామణుల సాధికారతకు కృషి చేస్తే ప్రగతి బావుట పయనించడం ఖాయమని గీతాంజలి పాఠశాల ప్రిన్సిపల్ బి.చంద్రకాంత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మార్చి 8 అనగానే మహిళల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుని ఆయా రంగాల్లో ముందంజలో ఉన్న మహిళల గురించి మాట్లాడటం వంటివి చేస్తుంటామని అందివచ్చిన అవకాశాలను మహిళలు అంది పుచ్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇంకా చాలా చోట్ల మహిళలు కొన్ని అంశాల్లో వెనుకంజలోనే ఉన్నారని వివక్షను ఎదుర్కొంటున్నారని పలు నివేదికలు చెబుతున్నాయని తెలిపారు. వాస్తవానికి ప్రపంచంలోభారతదేశం లింగవివక్షలో వెనుకబాటులో ఉందని వెల్లడించారు. అన్ని రంగాల్లో లింగ భేదాన్ని తొలగించడంలో భారతదేశం ముందంజ వేసినా, పురుషుల ఆర్థిక భాగస్వామ్యంలో ఆర్థిక అవకాశాల్లో సాఫల్యాన్ని మాత్రమే సాధించిందన్నారు. ముఖ్యంగా మహిళల విద్యకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. సామాజిక ఒత్తిళ్లు, ఎదరికం, బాల్య వివాహాలు తదితర కారణాల కారణంగా నిర్బంధ విద్యహక్కనుదూరమవుతున్నారని తెలిపారు. స్త్రీలు అక్షరాస్యతలో మెరుగు పడితే, ఆర్థిక పరంగా, ఉద్యోగాల్లోనూ మెరుగ్గా రాణించే అవకాశం ఉంటుందని అప్పుడే లింగ సమానత్వానికి సరైన నిర్వచనం ఇవ్వగలమని తెలిపారు.

నేషనల్ క్రియేటర్ అవార్డు 2024 ఈవెంట్‌కి ఎంపికైన పాలమూరు వాసి మఠం మయూర్‌నాథ్

మహబూబ్‌నగర్, మార్చి 07 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా నేషనల్ థియేటర్ అవార్డుకు సంబంధించి 130 మందిని ఎంపిక చేయగా అందులో తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది మాత్రమే ఎన్నికయ్యారు. అందులో నలుగురు హైదరాబాద్ వాసులు కాగా ఒక్కరు పాలమూరువాసి మఠం మయూర్‌నాథ్, ఇవాళ ఐటీ అంటే మెట్రో నగరాలు కాకుండా చిన్న ఊర్లకు పాకిందనడానికి మయూర్‌నాథ్ ఎంపికే నిదర్శనమని చెప్పవచ్చు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో జి 20సమ్మిట్ కోసం ప్రత్యేకంగా నిర్మించిన భారత మండపంలో అందుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న నాయకుడు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారని మయూర్‌నాథ్ తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- మహిళలు అన్ని రంగాల్లో తమదైన శైలిలో సత్తా చాటుతున్నారు : వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్
- వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు ప్రశంసాపత్రం అందజేత

చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ చేస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్

వనపర్తి ప్రతినిధి మార్చి7 ప్రభాతవార్త: మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని,ప్రస్తుతం వారు అన్ని రంగాల్లో తమదైనశైలిలో సత్తా చాటుతున్నారని అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ తెలిపారు. వారు అభివృద్ధి చెందినప్పుడే సమాజం కూడా అభివృద్ధి చేందుతుందని కాబట్టి మహిళాలంతా అభ్యున్నతి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. అంతర్జాతాయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టర్‌లోని ప్రజావాణి హాల్లో మహిళా,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వేడుకల్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలకు వచ్చిన అందరూ (స్వీప్)ఓటరు ప్రతిజ్ఞ,బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్క మహిళ చదువుకొని అక్షరాస్యులు కావాలని,ఈ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. సమాజంలో లింగ వివక్షను పారద్రోలాలని, అందరికి సమానత్వం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చెప్పారు. సమాజంలో బాల్య వివాహాలను ఆరికట్టెందుకు అందరూ ముందుకు రావాలని చెప్పారు. ప్రస్తుతం దేశంలో మహిళలే అన్ని రంగాల్లో ముందజలో రాణిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మన దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్,వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితా కే మూర్తి కూడా మహిళలే కావడం విశేషంఅని తెలిపారు. కాబట్టి బాలికలకు చక్కటి విద్యను అందించి ప్రోత్సహించాలన్నారు. రాబోయే రోజుల్లోమన పిల్లలే గవర్నర్ లేదా కలెక్టర్ కావచ్చని చెప్పారు. అదేవిధంగా ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి మహిళ ఓటుహక్కును వినియోగించుకోవాలని చెప్పారు. తోటి మహిళలకు కూడా ఓటు హక్కు ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఎన్నికల్లో ప్రతి ఓటు ముఖ్యమే అనిఓటు హక్కు బాధ్యతను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఎం నగేష్ మాట్లాడుతూ ఒక ఇంట్లో ఒక మహిళా చదువుకుంటే ఆ ఇల్లు మొత్తానికి వెలుగు పంచుతుందని చెప్పారు. మహిళలు పురుషులతో సమానం కాదు. అంతకుమించి అని చెప్పారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూవో లక్ష్మీబాయి ప్రగతి నివేదిక చదివి వినిపించారు. డీఆర్టీవో ఉమాదేవి,సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ అలివేలమ్మ,డీఎస్పీడీవో నుషిత,వైద్య కళాశాల ప్రొఫెసర్ కిరణ్మాయి,ఇంకాపలువురు వ్యక్తులు మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. వేడుకల్ని పురస్కరించుకుని వివిధ శాఖల్లో ఉత్తమంగా సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు అదనపు కలెక్టర్లు ప్రశంసాపత్రాల్నిఅందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్టీవో ఉమాదేవి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ అలివేలమ్మ,స్వీప్ నోడల్ ఆఫీసర్,డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి డీఎస్పీడీవో నుషిత,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ,వైద్య కళాశాల ప్రొఫెసర్ కిరణ్మాయి,మహిళా సంఘాలు,సీడీపీవోలు,సూపర్ వైజర్లు,అంగన్వాడి టీచర్లు,అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్ఎంఎఫ్‌సీ చైర్మన్‌గా ఒబేదుల్లా బాధ్యతలు

- హజ్ హౌజ్‌లో ప్రమాణ స్వీకారం
- హాజరైన ఉమ్మడి జిల్లా నేతలు

కొత్వాల్‌ను సన్మానిస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డి. ఎమ్మెల్యే యెన్నం. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్. వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మహబూబ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత ఒబేదుల్లా కొత్వాల్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు హైదరాబాద్‌లోనిహజ్ హౌజ్‌లో ప్రమాణస్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురునాయకులు,కార్యకర్తలు హాజరై ఘనంగా సన్మానించారు. బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లావంశీచంద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్,వైస్ చైర్మన్‌షబ్బీర్ అహ్మద్‌అలీ శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కొత్వాల్ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలి ఆకాంక్షించారు. కొత్వాల్‌కు మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవీ ఇవ్వడం జిల్లాకు మరింతగౌరవం పెంచిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని కోరారు. నిబద్ధత క్రమశిక్షణగల నాయ కులనుకాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా గుర్తింస్తుందన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్, సంజీవ్ ముదిరాజ్, నాయ కులు ఎన్‌పీ వెంకటేశ్,డీసీసీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌గౌడ్,మీడియా సెల్ కన్వీనర్ బెనహర్,బెక్కరిఅనిత,మధుసూదన్‌రెడ్డి,జహీర్ అక్తర్, పాల్గొన్నారు.

దేశాన్ని దోచింది బిజెపి

- మతోన్మాద బిజెపి పాలన దేశానికి అత్యంత ప్రమాదం
- పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి
- చల్లా వంశీచంద్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన సిపిఐ
- ఇండియా కూటమితోనే దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షణ
- ఎం. బాలనరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 07 ప్రభాతవార్త: బిజెపి పాలన దేశానికి అత్యంత ప్రమాదకరమని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఇండియా కూటమిలో భాగమైన మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి నేత కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపి అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కమ్యూనిస్టు పార్టీ ఉక్కు క్రమశిక్షణ నేను చిన్నప్పటి నుంచి అలవర్చుకున్నందునే కాంగ్రెస్ పార్టీలో ఉన్నతస్థాయి పదవులు అవరోధించగలిగానని అన్నారు. సిపిఐ నిరంతరం ప్రజల పక్షాన కార్మికవర్గ పక్షాన నిస్వార్థంగా అనేక త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర కలిగిన ఎర్రజెండా సిపిఐ శ్రేణులు తలుచుకుంటే తన భారీ మెజార్టీతో గెలవడం పెద్ద లెక్కేమికాదని అన్నారు. దేశంలో నరెంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను దోచి దాచిందని ఇలా ఇలాంటి మతోన్మాద బిజెపి కాలగర్భంలో దించేందుకే ఇండియా కూటమి పురుడు బోసుకున్నదని ఈ కూటమిని చీల్చేందుకు మోడీ సర్కార్ అబద్ధపు విష ప్రచారాన్ని చేస్తుందని మతం పేర చిచ్చుపెట్టి ఓట్ల లబ్ది పొందేందుకు కుట్రలు చేస్తున్నందని ఇలాంటి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఐక్యంగా పని చేయాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాలనరసింహ మాట్లాడుతూ దేశంలో ఇండియా కూటమితోనే దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు నీఛమైన రాజకీయాలకు దిగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇండియా కూటమిని బలపరిచి అత్యధిక భారీ మెజార్టీతో సిపిఐ కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె.విజయరాములు,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, నారాయణపేటజిల్లా కార్యదర్శి సిహెచ్ కొండన్న, వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు ఇందనూరు బషీర్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పరమేష్‌గౌడ్, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జి పర్వతాలు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శిపల్లె నరసింహ, సిపిఐ మహబూబ్‌నగర్ నియోజకవర్గకార్యదర్శి పి.సురేష్, వివిధజిల్లాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అల్వాల్‌రెడ్డి, మక్తల్ నియోజకవర్గ కార్యదర్శి అబ్రహాం, దేవరకద్రనియోజకవర్గ కార్యదర్శిఅమరజ్యోతి,నారాయణపేట నియోజకవర్గంకార్యదర్శివెంకటేష్‌తోపాటుసిపిఐశ్రేణులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

బిజెపి డిజిటల్ క్యాంపెయిన్ వాహనాల ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 07 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్య క్షురాలు డికె అరుణ అన్నారు. మహబూ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి రాంచందంరావుతో కలిసి మహబూబ్‌నగర్ బిజెపి కార్యాలయం నుంచి మన మోదీ గ్యారంటీ పేరుతో చేపట్టిన డిజిటల్ క్యాంపెయిన్ వాహనాలను ప్రారంభించారు. అనంతరం డికె అరుణ మాట్లాడుతూ గత పదేళ్లలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని, సాధించిన విజయలను ఈ వాహనాల్లోని లెడ్ స్క్రీన్ల ద్వారా ప్రజలు వివరించబోతున్నామన్నారు. మేనిఫెస్టో అంశాలపై అభిప్రాయ సేకరణ, అలాగే బిజెపి మేనిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతిమండలం, గ్రామీణ స్థాయి నుంచి కూడా అభిప్రాయాలు స్వీకరించబోతున్నామన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామం, మండలాల వారిగా ప్రత్యేక బాక్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, మేధావులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులు తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.

ప్రాణం పోయినా పార్టీ మారం

- ఉమ్మడి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలి
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

మహ్మదాబాద్,మార్చి 07 ప్రభాతవార్త: ఉమ్మడి గండీడ్ మండలంలోని బిఆర్ఎస్ నాయకులు ప్రాణం పోయినా కూడా బిఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని మండల బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. గురువారం మహ్మదాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఉమ్మడి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పార్టీలు మారుతున్నారని బిఆర్ఎస్ నాయకులపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, పదవుల కోసం డబ్బుల కోసం బిఆర్ఎస్ నాయకులు ఎప్పుడు దిగజారి పార్టీలు మారారని వారు పేర్కొన్నారు. మండలంలో కొంతమంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీని అప్రతిష్ట పాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఎవరు ఏం చేసినా కూడా ఏ ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త కూడా కాంగ్రెస్‌లో చేరబోరని అన్నారు. అనంతరం జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. అలాగే ఉమ్మడి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపి నిరుద్యోగులకు న్యాయం చేయాలని అన్నారు. టెట్ వేయకుండానే డీఎస్సీ నోటిఫికేషన్ వేయడంతో బీఈడీ, డీఈడి ఫైనల్ ఇయర్‌లో ఉన్న విద్యార్థులు ఎంతో మంది నష్టపోతారని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకుండా కాలం వెల్లదీస్తుండడంతో రైతులు రెన్యువల్ చేయలేక, వడ్డీలు చెల్లించలేక అయోమయంలో ఉన్నారని అన్నారు. 90 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటిసక్రమంగా నెరవేర్చలేదనిఅన్నారు. హామీలను సక్రమంగా అమలు చేసి ఉమ్మడి మండలాన్ని వికారాబాద్ అధ్యక్షులు పెంట్యానాయక్, నాయకులుబండకాడి అశోక్‌రెడ్డి,శివ,సాయి, చింతకింది కేశవులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

రాజాపూర్,మార్చి 07 ప్రభాతవార్త: స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా కుచ్చర్‌కల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. గురువారం కుచ్చర్‌కల్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ సుధారాణి ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం చాలా సంతోషంగా ఉందని దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయాల్లో స్వయం అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందన్నారు. విద్యార్థులందరూ వారి జీవితాల్లో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా మీ భవిష్యత్తు ఉండాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి ఎదగాలంటే విద్యతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మీమాజీ సర్పంచ్ సుధారాణి ఆనంద్‌గౌడ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలోమాజీ సర్పంచ్‌సుధారాణి ఆనంద్‌గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు సమతాదేవి, ఉపాధ్యాయులు ప్రవీణ, హెప్సిభ, అప్రఫ్, విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలుగా అక్షిత, డీఈఓగా అక్షయ, ఎంఈఓగా నాగలక్ష్మి,సీహెచ్‌ఎంగా విఘ్నేష్ మరికొందరు విద్యార్థులు సహ ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ మహిళ ఉద్యోగిగా బాలానగర్ ఎంపిఓ

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులందరికి సన్మానం

బాలానగర్,మార్చి 07 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉత్తమ మహిళ ఉద్యోగిగా ఎంపికైన బాలానగర్ మండల పంచాయతీ ఆఫీసర్ విస్లావత్ విజయ్‌కుమారి ఎంపిక కావడం శుభ పరిణామం అని బాలానగర్ ఎంపిడిఓ శరత్‌చంద్రబాబు పేర్కొన్నారు జిల్లా ఉత్తమ ఉద్యోగినిగా ఎంపికైన సందర్భంగా గురువారం ఈ మేరకు బాలానగర్ ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఎంపిఓ విజయ్‌కుమారికి ప్రత్యేక సన్మానం చేశారు. అలాగే మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఆఫీసు సిబ్బందికి అందరికి ప్రత్యేకంగా సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్,పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు, నరేష్, బాసు రాథోడ్, వినయ్‌గౌడ్, రాఘవేందర్, దశరథ్, లోక్‌నాథ్, అనిల్ కళ్యాణి, జ్యోతి, అనిత, పుష్పలత, విజయలక్ష్మి, పంచాయతీరాజ్ డిపార్టుమెంట్ అధికారులందరూ పాల్గొన్నారు.

శ్రీఅంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- మరో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన గుండాల
- నేడు మహాశివరాత్రికి పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ
- మార్చి 14న పెద్ద రథోత్సవం. మార్చి 20వ తేదీ వరకు ఉత్సవాలు

అంబరామలింగేశ్వరస్వామి మూల విరాట్

గుండం

పెద్ద రథోత్సవం

అంబరామలింగేశ్వరస్వామి దేవాలయం

వెల్దండ,మార్చి 07 ప్రభాతవార్త: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ అంబరామలింగేశ్వరస్వామి దేవాలయం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారికి వెల్దండ మండల కేంద్రం నుంచి 4 కిలో మీటర్ల దూరంలో కలదు. మరో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచి గుండాల అంబరామలింగేశ్వర స్వామి విరాజిల్లుతుంది. 11వ శతాబ్దానికి చెందిన పురాతన దేవాలయంగా ప్రసిద్ధికెక్కినది. కాశీ పుణ్యక్షేత్రం నుంచి గుండాల సప్తగుండంలోకి భూగర్భజల ద్వారం ఉందని, అక్కడ బెత్తేం వేస్తే ఇక్కడ తేలుతుందని పురాణాలు చెబుతున్నాయి. కాశీ పుణ్యక్షేత్రంలో స్నానం ఆచరించిన, గుండాల అంబరామలింగేశ్వరస్వామి వద్ద స్నానం ఆచరించిన ఒకే పుణ్యఫలం లభిస్తుంది. ఈ యేటా అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఆలయ ప్రదిక్షిణం, గోపూజ, గణపతి పూజ,పుణ్యహవాచనం,పంచగ